**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ
స్వేరోతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 320 | గురువారం 26-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## మంత్రి సీతక్క శాఖలో మహిళలకు రక్షణ కరువు

తొవ్వ : 25 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి



మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్న చీఫ్ ఇంజినీర్.పంచాయతీ రాజ్ శాఖలోని క్వాలిటీ కంట్రోల్ విభాగంలో చీఫ్ ఇంజినీర్ మమ్మల్ని వేధిస్తున్నాడు అంటూ మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్‌కు ఫిర్యాదు చేసిన మహిళా ఉద్యోగులు.మహిళా ఉద్యోగులను వేధించడం, పగలు, రాత్రి వీడియో కాల్స్ చేసి వేధిస్తున్నాడు అంటూ ఫిర్యాదు.వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరిన మహిళా ఉద్యోగులు.

# రోదసిలోకి శుభ యాత్ర



## అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయల్దేరిన శుభాన్షు శుక్లా

- ప్రారంభమైన 'యాక్సియం 4' మిషన్.. తొలి అంకం సక్సెస్
- నలుగురు ఆస్ట్రానాట్లతో భూకక్ష్యలోకి క్రూడ్రాగన్ వ్యోమనౌక
- రాకేశ్ శర్మ తర్వాత.. 41 సంవత్సరాలకు అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయ వ్యోమగామిగా శుభాన్షు చరిత్ర
- 14 రోజులపాటు అక్కడ పలు ప్రయోగాలు చేసేందుకు సిద్ధం

**న్యూఢిల్లీ, జూన్ 25: భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసిలో విహరించిన నాలుగు దశాబ్దాల తర్వాత.. మరో భారతీయుడు బుధవారం అంతరిక్షంలోకి దూసుకెళ్లాడు! యాక్సియం-4 మిషన్‌లో భాగంగా.. భారత వాయుసేన పైలట్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తన ప్రయాణాన్ని ప్రారంభించారు. నిజానికి మే 29వ తేదీన మొదలుకావాల్సిన వారి ప్రయాణం రకరకాల కారణాలతో ఇప్పటికి ఆరుసార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే.**






ఎట్టకేలకు ఏడోసారి ఈ ప్రయోగానికి అన్ని సాంకేతిక విఘ్నాలూ తొలగిపోయాయి. దీంతో.. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు.. ఫ్లోరిడా (అమెరికా)లోని కెనెడీ స్పేస్ సెంటర్ నుంచి శుక్లా సహా నలుగురు వ్యోమగాములతో కూడిన 'క్రూ డ్రాగన్' వ్యోమనౌకను మోసుకుంటూ స్పేస్ ఎక్స్ ఫాల్కన్ రాకెట్ నింగిలోకి దూసుకుపోయింది. ఆ తర్వాత కొన్ని నిమిషాల వ్యవధిలోనే వ్యోమనౌక రాకెట్ నుంచి విడివడి నిర్దేశిత భూకక్ష్యలోకి చేరింది. నిర్ణీత షెడ్యూ లు ప్రకారం వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 4.30 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని హార్మోనీ మాడ్యూల్‌తో అనుసంధానం అవుతుంది. దీంతో ఐఎసఎసకు వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా కూడా శుక్లా చరిత్ర సృష్టించనున్నారు. కాగా వ్యోమనౌక భూకక్ష్యలోకి ప్రవేశించాక శుభాన్షు శుక్లా భారత పౌరులను ఉద్దేశించి 'దేశవాసులారా..' అంటూ మాట్లాడారు. ఇది తన రోదసి యాత్రకు ప్రారంభం మాత్రమే కాదని, భవిష్యత్తులో భారత్ చేపట్టబోయే మానవసహిత యాత్రలకు నాంది అని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ తన యాత్రలో భాగం కావాలనుకుంటున్నానన్నారు. "మనందరం కలిసి భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఆరంభిద్దాం" అని పిలుపునిచ్చారు. ప్రయాణానికి ముందు కూడా రోదసిలోకి తనది ఒంటరి ప్రయాణం కాదని, ఇది భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రయాణమని తాను విశ్వసిస్తున్నానని శుక్లా తెలిపారు. తన ప్రయాణం దేశంలోని ఒక తరానికి స్ఫూర్తినిస్తుందని భావిస్తున్నట్టు చెప్పారు. కాగా.. భూకక్ష్యలోకి ప్రవేశించిన తర్వాత ఈ మిషన్‌లో పాల్గొంటున్న వ్యోమగాములు తమ వ్యోమనౌక పేరును 'గ్రేస్'గా ప్రకటించారు.


### నాడు రాజ్యాంగ స్ఫూర్తి

# ధ్వంసమైంది

## దేశ చరిత్రలో ఎమర్జెన్సీ కాలం ఒక చీకటి అధ్యాయం

- ప్రాథమిక హక్కులను కాలరాశారు
- పత్రికా స్వేచ్ఛను హరించారు
- నేతలు, విద్యార్థుల్ని జైళ్లలో తొక్కారు
- నాకు అదో అనుభవపూర్వక అభ్యసనం: ప్రధాని మోదీ
- ఎమర్జెన్సీ నాటి స్వీయ అనుభవాల సంకలన పుస్తకం ఆవిష్కరణ







న్యూఢిల్లీ, జూన్ 25: అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) విధించి రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేసిందని ప్రధాని మోదీ ఆరోపించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పక్కకుపెట్టిందని.. పౌరుల ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేసిందని.. పత్రికా స్వేచ్ఛను హరించిందని, భారీ సంఖ్యలో రాజకీయ నేతలు, ప్రముఖులు, విద్యార్థులు, పౌరులను జైళ్లలో తొక్కిందని విమర్శించారు. అసలు ప్రజాస్వామ్యాన్నే సస్పెండ్ చేసిందన్నారు. దీనిని ఏ భారతీయుడూ విస్మరించడని స్పష్టంచేశారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ కాలంలో స్వీయ అనుభవాలను, ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాట సంఘటనలను సంకలనం చేస్తూ ప్రచురించిన 'ది ఎమర్జెన్సీ డైరీస-ది ఇయర్స్ దట్ ఫోర్జ్‌డ్ ది లీడర్' అనే పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. దీనిని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ సంస్థ ప్రచురించింది. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో వరుస పోస్టులు పెట్టారు. ఎమర్జెన్సీ తనకు అనుభవపూర్వక అభ్యసనమని.. ప్రజాస్వామ్య ఫ్రేమ్‌వర్క్ పరిరక్షణ ఎంత కీలకమో తెలియజెప్పిందన్నారు. 'ఈ పుస్తకం ఎమర్జెన్సీ రోజుల్లో నా ప్రయాణాన్ని కాలానుగుణమైన సంఘటనలను వివరిస్తుంది. మాజీ ప్రధాని దేవెగౌడ దీనికి ముందుమాట రాశారు. ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధుడాయన. ఆ సమయంలో నేను ఆర్ఎసఎస్ యువ ప్రచారక్‌గా ఉన్నాను. నాటి చీకటి రోజులు గుర్తున్నవారు, అప్పుడు బాధలు పడినవారు తమ అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని కోరుతున్నాను. 1975-77 మధ్యకాలం ఎంత సిగ్గుచేటైన సమయమో అది యువతకు తెలియజేస్తుంది' అని తెలిపారు.

### జులై 4న హైదరాబాద్‌లో

# కాంగ్రెస్ పార్టీ సభ

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే



**హైదరాబాద్, జూన్ 25:** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్.. అందులో భాగంగా గ్రామ, బ్లాకు, మండల కమిటీల అధ్యక్షులతో జూలై 4న హైదరాబాద్‌లో సభను నిర్వహించ తలపెట్టింది. ఆ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేయడానికి అవసరమైన చర్యలపై ఆయన వారికి దిశానిర్దేశం చేయనున్నారు. సభను విజయవంతం చేసే బాధ్యతను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నూతన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు అప్పగించారు. వారు గురువారం నుంచి తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి కమిటీ అధ్యక్షుల నియామకం, వారిని ఖర్గే సభకు తరలించే కార్యాచరణలో నిమగ్నం కానున్నారు. జులై 4న సాయంత్రం గ్రామ, మండల కమిటీల అధ్యక్షులతో ఖర్గే సభ జరగనుంది.

### 90 రోజుల్లో స్థానికం

# ముగించాలి!

- సెప్టెంబరు 30లోపే ఫలితాలు ప్రకటించాలి
- 30 రోజుల్లో ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయాలి
- ఎస్ఈసీ 60 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలి: హైకోర్టు
- ఎన్నికలపై ఇప్పటికే 14 నెలలు ఆలస్యమైంది..
- దానిపై చర్చించే సమయం లేదని ధర్మాసనం వ్యాఖ్య

## పంచాయతీ ఎన్నికలపై సర్కారుకు హైకోర్టు స్పష్టీకరణ...

**హైదరాబాద్, జూన్ 25: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను 90 రోజుల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) ఆదేశాలు జారీచేసింది. 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేసి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సమ్మతి తెలియజేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత ఫలితాల వెల్లడి సహా మొత్తం ఎన్నికల ప్రక్రియను 60 రోజుల్లో పూర్తిచేయాలని ఎస్ఈసీకి స్పష్టంచేసింది.**




**హైదరాబాద్, జూన్ 25:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను 90 రోజుల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎసఈసీ) ఆదేశాలు జారీచేసింది. 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేసి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సమ్మతి తెలియజేయాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత ఫలితాల వెల్లడి సహా మొత్తం ఎన్నికల ప్రక్రియను 60 రోజుల్లో పూర్తిచేయాలని ఎస్ఈసీకి స్పష్టంచేసింది. సెప్టెంబరు 30లోగా పంచాయతీ ఎన్నికల ఫలితాలు వెల్లడించాలని ఆదేశాలు జారీచేసింది. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం పంచాయతీల పదవీకాలం ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికే 14 నెలలు ఆలస్యం చేశారని పేర్కొంది. 2024 జనవరి 31 నాటికే పంచాయతీల గడువు ముగిసిందని తెలిపింది. 14 నెలలు ఎందుకు ఆలస్యం జరిగింది? అది న్యాయసమ్మతమా? కాదా? అనే చర్చలోకి ప్రస్తుత దశలో వెళ్లడం లేదని తెలిపింది. ఎన్నికల ప్రక్రియలో నాలుగో దశ అయిన రిజర్వేషన్ల ఖరారును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కనీసం 20 రోజులు పడుతుందని ప్రభుత్వం చెప్పగా.. తాము 30 రోజుల గడువు ఇస్తున్నామని తెలిపింది. ఎన్నికలు నిర్వహించి, ఫలితాలు ప్రకటించడానికి ఎస్ఈసీకి 60 రోజుల గడువు ఇస్తున్నట్లు పేర్కొంది. సెప్టెంబరు 30న లేదా అంతకంటే ముందే ఫలితాలు ప్రకటించాలని ఆదేశించింది. కాగా, నల్లగొండ జిల్లా తాకట్లెపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచి కొప్పుల పార్వతి సహా జిల్లాలోని మరో ఆరుగురు తాజా మాజీ సర్పంచులు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంటూ 2024 జనవరి 31న పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై తాజాగా జస్టిస్ టి.మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది జె.ప్రభాకర్ వాదిస్తూ.. పంచాయతీల గడువు ముగిసే తేదీలోపే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఈ, 243కే, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 నిర్దేశిస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదని చెప్పారు. ఇప్పటికే 14 నెలలు ఆలస్యం చేశారన్నారు. గడువు ముగిసేలోపు ఎన్నికలు పెట్టాల్సి ఉన్నా ప్రభుత్వం, ఎస్ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేకపోతే హైకోర్టును ఆశ్రయించాల్సి ఉన్నప్పటికీ ఎస్ఈసీ ఆ పని చేయలేదన్నారు. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ వాదిస్తూ.. పంచాయతీరాజ్ చట్టం-2018 సెక్షన్ 197(6) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలియజేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అంగీకరిస్తేనే తాము నోటిఫికేషన్ జారీచేస్తామని తెలిపారు. ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదిస్తూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే 'వికాస్ కిషన్‌రావు గవాలీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన విధంగా ట్రిపుల్ టెస్ట్‌ను అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆ టెస్ట్‌లో భాగంగానే డెడికేటెడ్ బీసీ కమిషన్‌ను నియమించామని, శాస్త్రీయ పద్ధతిలో కులగణన ద్వారా బీసీల లెక్కలు సేకరించామని తెలిపారు. నాలుగో దశ అయిన రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అమలులో భాగంగానే ఆలస్యమైనట్లు వివరణ ఇచ్చారు. అన్ని వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. ఆలస్యం ఎందుకు జరిగిందని చర్చించే సమయం ఇప్పుడు లేదని పేర్కొంది.

# ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు జరపడం లేదు

## దమ్ముంటే 40 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి: హరీశ్‌రావు

**సిద్దిపేట క్రైం, జూన్ 25:**
ఓడిపోతామనే భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపడంలేదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. దమ్ముంటే 40 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలంటూ ఆయన సవాల్ విసిరారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని చెప్పారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎసలో చేరారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు ఆయనకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జూటా మాటలలో సీఎం రేవంత్ రెడ్డికి పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌కు పోటీ అని అన్నారు. ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇస్తానని రూ.12వేలు ఇచ్చినందుకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగ చర్చకు పోదామని మహేశ్‌కుమార్ గౌడ్ అంటున్నారని, ఎక్కడికి రమ్మన్నా తాను సిద్ధమని హరీశ్ రావు అన్నారు.

**ప్రభుత్వం రైతులను మోసం చేసింది: వేముల**

వరదను తట్టుకోవచ్చు కానీ రేవంత్ రెడ్డి నోటి నుంచి వచ్చే అబద్ధాల బురదను భరించడం కష్టమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఏం సాధించి రైతు సంబరాలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం స్వగ్రామం కొండారెడ్డి పల్లిలో రైతులందరికి రుణమాఫీ జరిగితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఏపీకి గోదావరి నీళ్లు పంపుతున్న సీఎం.. కరీంనగర్ పట్టణానికి నాలుగు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎంకు ఏ బేసిన్ ఎక్కడుందో తెలియదని ఎద్దేవా చేశారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనే మన లక్ష్యం

## రామన్నపేట అఖిలపక్ష నాయకుల డిమాండ్



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధిః జూన్ 25**

రామన్నపేట రహదారి బంగ్లాలో బుధవారం జరిగినటువంటి అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు రెబ్బసు రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రం తిరిగి పునరుద్ధరించాలని ,అదేవిధంగా రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ వంద పడకల హాస్పిటల్ గా చేయాలని ఈ రెండు డిమాండ్ల మీద తెలంగాణ ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది, ఈ రౌండ్ సమావేశంలో అఖిలపక్ష నాయకులైన సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి , టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేష్ , తెలంగాణ ఉద్యమకారుల మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కె చాంద్, టిడిపి మండల కన్వీనర్ ఎండి ఫజల్, డిఎస్పి మండల అధ్యక్షులు నల్ల నరేందర్, బీఎస్పీ మండల నాయకులు గూని రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు శంకరయ్య , మాజీ యంపిటీసి సాల్వేరు అశోక్, తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య, గంగపురం యాదయ్య , పిఆర్పిస్ పార్టీ వరకాల గోపాల్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు శ్రీ రామోజీ నరసింహ చారి, వీరమల్ల ముత్తయ్య ,పెండెం రవీందర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య, టిఆర్ఎస్ మండల పట్టణ కార్యదర్శి మిర్యాల మల్లేష్, తెలంగాణ ఉద్యమకారులు గొలుసుల ప్రసాద్, డిఎస్పి మండల నాయకుల అశోక్, తెలంగాణ ఉద్యమకారులు ఇమామ్, టి ఎన్ ఎస్ ఎస్ నియోజవర్గం నాయకులు నకిరెగంటి గణేష్ తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు నోముల శంకర్, మండల పత్రికా విలేకరులు పాల్గొన్నారు..ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి రామన్నపేటని నియోజవర్గం గా ప్రకటించేంతవరకు ,100 పడకల హాస్పిటల్ అయ్యేంతవరకు విడతల వారిగా ఉద్యమకారణ ఉంటుదని ఈరౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు, అఖిలపక్ష నాయకులు మరియు మండలంలోని మాజీ సర్పంచులు,మాజీ యంపిటిసిలు నియోజకవర్గ సాధన కోసం పోరాటంలో పాల్గొనాలనుకునే నాయకులకు, మేధావులకు, యువతకు, విద్యార్థులకు,అందరికి ఆహ్వానం పలుకుతూ జూలై ఒకటవ తేది మంగళవారం రోజున తిరిగి సమావేశం ఉంటుంది కావున అందరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

### కొమ్మాయిగూడెం ధర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనుల్లో

# ఇండ్లు,ఇండ్ల స్థలాలు కోల్పోకుండా చూడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 25**

కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డి పల్లి కాల్వ పనుల పునర్నిర్మాణంలో ఇండ్లు,ఇంటి స్థలాలు కోల్పోకుండా పేదలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ధర్మారెడ్డిపల్లి కాల్వ భూ బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ ధర్మారెడ్డిపెల్లి కాలువ పునర్నిర్మాణ పనుల సందర్భంగా కొమ్మాయిగూడెం గ్రామంలో సుమారుగా 15 పేద కుటుంబాలకు చెందిన ఇండ్లు, ఇంటి స్థలాల మధ్యలో నుండి ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ పెట్టడంతో భూ బాధితులు భయాందోళనకు గురితవుతున్నారని అన్నారు. గతంలో భూములు కోల్పోయిన రైతులకే ఇప్పటికీ కొంతమందికి డబ్బులు అందలేదని మళ్లీ కష్టపడి కట్టుకున్న ఇండ్లు, కొనుక్కున్న ఇంటి స్థలాలు పోతే పేదలు తీవ్రంగా నష్టపోతారని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి వేరే ప్రత్యామ్నాయం చూపాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, శానగొండ వెంకటేశ్వర్లు, తిరుపాల పాండు, జాల చంద్రయ్య,జాల జంగయ్య,బాలగోని గణేష్,బాత్క బుగ్గ స్వామి, బాత్క మహేష్,జాల భారతమ్మ,జాల జంగమ్మ,తిరుపాల యాదమ్మ, వీరమల్ల పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## -అద్వైత్ కుమార్ సింగ్

**బయ్యారం,తోవ్వ,జూన్ 25.**

బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన నామలపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు .విడతల్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం సహాయం అందుతుందని అన్నారు.త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాదులకు సంబందించిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో



ఉంటూ మరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి,డాక్టర్ విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డులకు ఉన్ని జాకెట్లు, రైన్ కోట్లను పంపిణీ చేసిన అడిషనల్ డిజిపి స్వాతి లక్రా



**తొవ్వ : 25 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**

వర్షాకాలం ప్రారంభం కావడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హోంగార్డులకు ఉన్ని జాకెట్లను, రైన్ కోట్లను హోంగార్డ్స్ అడిషనల్ డిజిపి స్వాతి లక్రా పంపిణీ చేశారు. డిజిపి కార్యాలయంలో బుధవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ.... ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డులకు పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. వేతనం, పరేడ్ అలవెన్స్, ఎక్స్ గ్రేషియా పెంపు చేయడంతో పాటు హోంగార్డులకు ఐడి కార్డులను, హెల్త్ కార్డులను ఇచ్చేందుకు ప్రయత్నం జరుగుతుందని తెలియజేశారు. హోంగార్డులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ప్రస్తుత సీజన్లో విధి నిర్వహణ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హోంగార్డులకు ఉన్ని జాకెట్లను, రైన్ కోట్లను పంపిణీ చేస్తున్నమన్నారు. హోంగార్డులు విధి నిర్వహణ చేయాలని తద్వారా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే నష్టపోతారని అన్నారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం రమేష్ మాట్లాడుతూ..... దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి పేరు ఉందని తదనుగుణంగా, హోంగార్డులు చక్కగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. హోంగార్డుల సంక్షేమం కోసం అడిషనల్ డిజిపి స్వాతి లక్రా నిరంతరం అధికారులతో సమావేశం అవుతూ తగు సూచనలు చేస్తుంటారని తెలిపారు. అధికారుల సూచనలు అనుసరించి హోంగార్డులు విధి నిర్వహణ అంకితభావంతో చేయాలన్నారు. హోంగార్డుల వ్యవస్థ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆర్ఐ శ్రీనివాసరావు ఇవ్వగా తెలంగాణ రీజియన్ హోంగార్డు కమాండెంట్ బి వెంకటేశ్వర్లు, స్టోర్స్ డి.ఎస్.పి వేణుగోపాల్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూన్,25:**

చెన్నారావుపేట మండల కేంద్రంలో నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిస్తూ, బొకే అందజేస్తూ, స్వీటు అందించి,చెన్నారావు పేట మండల పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాటోతు యాకుబ్ నాయక్, తెలంగాణ సమాజం తెలుగు దినపత్రిక,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు.జాటోతు అనిల్ నాయక్ పబ్లిక్ న్యూస్,టిడబ్ల్యూజే ఉపాధ్యక్షులు , కలకోటి వీరభద్ర చారి,సీనియర్ పాత్రికేయులు మెట్రో ఉదయం, కూస సుదర్శన్ అక్షర దివిటి, ధరవత్ రమేష్ నాయక్, గొల్లపల్లి, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

### -పలువురి పై కేసు నమోదు -ఎస్సై తిరుపతి



**బయ్యారం,తోవ్వ,జూన్ 25.**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా డిఎస్పి తిరుపతి రావు ,సిఐ రవికుమార్ సూచనల మేరకు బుధవారం ఉదయం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎస్సై తిరుపతి అద్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.చట్ట విరుద్ధంగా 7000 రూపాయలు విలువ గల మద్యం,5000 రూపాయల విలువ గల గుట్కా పాకెట్స్,10 లీటర్లు గుడుంబా,500 లీటర్లు బెల్లం పానకం పట్టుకొని నలుగురి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తేలిపారు. సరైన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని,ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, గురించి గ్రామస్థులకు అవగాహనా కల్పించి ప్రభుత్వ నిషేధిత గుడుంబా, గంజాయి,గుట్కా, నల్లబెల్లం,గుడుంబా తయారి పై దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఆర్ఎస్ఐ పుల్లారావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -సూరం సుధాకర్ రెడ్డి

**బయ్యారం,తోవ్వ,జూన్ 25.**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని బయ్యారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏడాదికి 12,000 చొప్పున అందించే లక్ష్యంతో ప్రస్తుత వానకాలం సీజన్ కు వ్యవసాయ భూములపై ఎలాంటి నిర్దిష్ట గరిష్ట పరిమితి లేకుండా తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలో జమ చేసినందుకు సియం రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,రైతులకు క్వింటకు 500 బోనస్, అదే విధంగా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడంతో పాటు భూభారతి చట్టం (ఆర్ఓఆర్ 2025) చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించిందన్నారు.

## భాజపా పాలనలో వికసిత్ భారత్

**రాజేంద్రనగర్ తొవ్వ ప్రతినిధి, జూన్ 25బీ**





భాగంగారాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతి పెట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మైలార్ దేవ్ పల్లి - డివిజన్ 1 అధ్యక్షుడు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ . రాజేంద్రనగర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పొన్నేమోని మల్లేష్ యాదవ్ . జిల్లా సీనియర్ నాయకులు శ్రీధర్ అన్న . కొమురన్న చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నార గూడెం మల్లారెడ్డి . జోగి రవి .ఆడికే రాజు . బొమ్మ రాజు నర్సింహా వెంకట రమణ గుప్తా .పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# చెడు వ్యసనాల మోజులో దొంగతనాలు

## -గార్ల లో ఓ ఇంట్లో బారి దొంగతనం - చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**తొవ్వ,గార్ల జూన్ 25**

మత్తు వ్యసనాలతో యువత చెడుమార్గాలను ఎంచుకుంటుంది. అందులోభాగంగా గార్ల మండల కేంద్రంలోని పుట్టకోట బజారులో ఓ ఇంట్లోకి చొరబడి బారిదొంగతనం చేసిన ఘటన గత నెల 10న చోటుచేసుకుంది. గార్ల మండలం పుట్టకోట బజారుకు చెందిన బాదావత్ కెస్లీ ఇంట్లో రెండులక్షల పదిహేనువేల రూపాయల విలువైన బంగారం, వెండి, డబ్బులు పోయినట్టు పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ మొదలుపెట్టారు. విచారణలో 23ఏళ్ల మూడ్ నిఖిల్, బేతి అరవింద్ లు దొంగలుగా గుర్తించారు. వీరిద్దరూ మత్తు వ్యసనాలతో మైనర్ వయసునుండే ఎన్నో దొంగతనాలు, ఎన్నో గోరాలు చేసి కేసులపాలై ఉన్నారు. ఐతే అరవింద్ పై గతంలోనే సీఆర్ నెంబర్ 93/2018, 113/2018 కేసులు ఉండగా, నిఖిల్ పై సీఆర్ నెంబర్ 93/2018, 113/2018, 172/2023 కేసులతో జువైనల్ హోమ్ కు పంపబడ్డారు. మత్తు వ్యసనాలకు సులభంగా డబ్బులు పొగుచేసుకునేందుకు వీళ్ళు చిన్నతనంనుండే ఇలాంటి ఘాతుకలకు పాల్పడ్డారు. అందులోభాగంగా ఇటీవల దొంగతనంలో మూడు తులాల బంగారు చంద్రహారం, రెండు తులాల ఉంగరం, రెండు జతల చెవి దిద్దులు, జత పుస్తెలు, పధితులాల వెండి పట్టీలు, 3600రూపాయలు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోగా ఒక ఒక ముత్యపు ఉంగరం అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేశారు. వీరిని పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అదుపులోకి తీసుకోగా మూడ్ నిఖిల్ పోలీసులతో గొడవపడి వారిని నెట్టేసి పారిపోయాడు. పోలీసులు గలించి నిఖిల్ ని పట్టుకోగా నేను పోలీసుల పేర్లు రాసి పురుగులమందు తాగి చేస్తానని పోలీసులను బెదిరింపులకు గురిచేశాడు. పోలీసుల విధులకు ఆటకం కలిగించిన విషయంలో నిఖిల్ పై సీఆర్ నెంబర్ 59/2025, సీఆర్ నెంబర్ 60/2025 రెండు కేసులు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. వీరిద్దరిని జ్యుడీషియల్ కస్టడికి పంపి వారితో మరిన్ని విభారలు రాబట్టే దిశగా దర్యాప్తు చేస్తున్నట్టు జిల్లా డిఎస్పీ ఎన్ తిరుపతి రావు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రక్స్, గంజాయి ఇతర మత్తు ఎవరైనా వినియోగిస్తగున్నట్టు లేదా రవాణా చేస్తున్నట్టు అనుమానం వచ్చినా డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారి విషయాలు గోప్యంగా ఉంటాయని ఆయన సూచించారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉంటూ వారిని గమనిస్తూ ఉండాలని అన్నారు. మత్తు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దెందుకు ప్రతిఒక్కరు సహకరించాలని డిఎస్పీ తిరుపతి రావు కోరారు. ఇట్టి కేసులో చేధించిన సీసీఎస్ హతిరం, ఎస్సై తాహెర్ బాబా, గార్ల బయ్యారం సిఐ బి రవి కుమార్, గార్ల ఎస్సై షేక్ రియాజ్ పాషా, వారి సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# తాటిచెట్టు మీదనుండి పడి గీత కార్మికుడు మృతి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధిబీ జూన్ 25**



రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో కాటమయ్య గుడి వద్ద గ్రామానికి చెందిన ఎర్ర తిరుమలేష్ తాటిచెట్టు ఎక్కి దిగెక్రమంలో ప్రమాదవశాత్తు జారి పడటంతో వెంటనే రామన్నపేట హాస్పిటల్ కి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.వారి వెంట గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, ఎర్ర బిక్షపతి తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**తొవ్వ, గార్ల జూన్ 25**

డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాలోతు శాంతి కుమార్ వాళ్ళ బాబాయ్ మాలోతు శ్రీను ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి డిఎస్ఎఫ్ఐ నేతలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు తో పాటు 50 కేజీల బియ్యం అందించారు.. ఈ సందర్భంగా శాంతి కుమార్, సాయికుమార్ లు మాట్లాడుతూ పేద కుటుంబాలకు, పేద విద్యార్థులకు సహాయం చేయడమే డిఎస్ఎఫ్ఐ లక్ష్యమని అందుకోసమే జాతీయ కన్వీన డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, తెలిపారు. వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు డిఎస్ఎఫ్ఐ తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు నిరంతరం అండగా డిఎస్ఎఫ్ఐ సంఘం ఉంటుందని ఎవరికి ఆపద వచ్చిన మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్యప్రకాష్, శ్రీకాంత్, గార్ల మండల నాయకులు యుగేందర్,చంటి,ప్రసాద్ వెంకన్న,తరుణ్,సురేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధిబీ జూన్ 25**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం మండల లీగల్ సర్వీస్ రామన్నపేట ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సమక్షంలో లీగల్ సర్వీస్ టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ గౌడ్ మరియు ఎక్సైజ్ శాఖ మోత్కూర్ ఎస్సై క్రాంతి వారి సిబ్బందితో హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు హాజరైన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, సమాజంలో మార్పు రావడానికి విద్యార్థులు పునాది అని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంలో విద్యార్థులు అలవాటు పడి వారి జీవితాలను అయోమయంలో పడేసుకుని కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదిగి తరతరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలనుసారం నందు ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ మరియు ఎంపవర్మెంట్ కమిటీ ను అక్క అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఇన్చార్జి టీచర్ స్వామి రాజు, ఉపాధ్యాయ బృందం, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పోలీస్ శాఖ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ గుడిసె వాసుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్న సుధీర్ రెడ్డి

**తొవ్వ : 25 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రేడియో స్టేషన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం అధికారులు అట్టి గుడిసెలు తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా అట్టి గుడిసె వాసులు ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి తమ గోడు విన్నపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలంతా ఎక్కడ ఉండలాని అన్నారు.దాదాపు 200 మంది కుటుంబాలు అక్కడ జీవనం సాగిస్తున్నారు అని తెలిపారు.మాకు నిలవనిడ లేకుండా పోయింది అని అన్నారు.వచ్చే వినాయక చవితి నేపథ్యంలో మేము ఎన్నో సంవత్సరాలుగా వినాయక విగ్రహాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము అని అన్నారు.కావున మాకు ప్రత్యన్మయం చూపాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు.

# గొల్ల కురుమల ఆత్మగౌరవ పోస్టర్ ఆవిష్కరణ

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 25:**

ఖానాపురం మండల గొల్ల కురుమల ప్రతినిధులు ఆబోతు అశోక్ యాదవ్, కోరే సుధాకర్, బూస అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట నియోజకవర్గ యాదవ సంఘాల జేఏసీ కన్వీనర్, గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ.. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలలుగా గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వకుండా గొల్ల కురుమలను చులకనగా చూస్తుందని ఇలాంటి ఘటన ఇలాంటి చర్య 60 ఏళ్లుగా ఎన్నడూ జరగలేదని ఇప్పటికైనా గొల్ల కురుమల మేల్కొని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు.. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు.. భారతదేశ వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమలను ఈ రాష్ట్రంలో చిన్న చూపు చూస్తే. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ నెల 30న ఇంద్రపార్క్ హైదరాబాదులో జరుగు ఆత్మగౌరవసభను రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో గొల్ల కురుమలు తరలిరావాలని అన్నారు.. ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు అశోక్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు చేసిన గొల్ల కురుమల జనాభా తమాషా ప్రకారం అన్ని పదవులలో అవకాశం కల్పించాలని ముఖ్యంగా ఐదు కార్పొరేషన్ చైర్మన్ లను, మూడు



ఎమ్మెల్సీలను, గొల్ల కురుమల దేవస్థాన చైర్మన్ లను, గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గొల్ల కురుమ నాయకులు కోరే సుధాకర్, బుస అశోక్, ఆబర్ల విక్రమ్ మద్రి ప్రశాంత్, ఆబోతు రవికుమార్, భాష బోయిన ఐలయ్య, రాధారపు వీరస్వామి, కోరే రాములు కురుమ, మజ్జిగ రమేష్, బండారు మల్లయ్య, బూస ఐలయ్య, జంగిలి రాజు, కోరే రాము, నాంచారి కుమార్ తదితరులు వివిధ గ్రామాల గొల్ల కురుమల ప్రతినిధులు పాల్గొన్నారు

# గార్ల మండల ఎంఆర్పిఎస్ కమిటీలు రద్దు

## ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి

## మానుకోట జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ



**తొవ్వ,గార్ల జూన్ 25**

గార్ల మండల ఎంఆర్పిఎస్ కమిటీ నియామకం అవి క్రియాశీలకంగా పని చేయకపోవడంతో ఎంఆర్పిఎస్ ఉద్యమానికి నష్టం వాటిల్లుతుందని గార్ల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మినహా అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి,మానుకోట జిల్లా ఇంచార్జి కోళ్ల శివ ప్రకటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జులై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గార్ల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గ్రామానికి ఇద్దరు క్రియాశీలక సభ్యులను తీసుకొని వారీ ద్వారా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని మండల అధ్యక్షుడునీ ఆదేశించారు. జులై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అనంతరం పూర్తిస్థాయి మండల, పట్టణ,గ్రామ కమిటీ కమిటీలను ఎన్నిక జరుగుతుందనీ శివ అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మానుకోట జిల్లా కో ఇన్చార్జ్, ఇసినపల్లి అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేష్ మాదిగ, మండల అధ్యక్షుడు దూడపంగు శ్రీనివాసురావు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పోలేపాక ఎల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రమేష్ మాదిగ, గిన్నారపు మురళితారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

# టి. బి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి



**తొవ్వ : 25 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**

వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందాలి. జిల్లాలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలిఅని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు.జిల్లాలో టి. బి వ్యాధి నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో టీబీవ్యాధి నిర్మూలన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొని వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీవీ ముక్త్ భారత్ అభియాన్ తెలంగాణలో జూన్ రెండవ తేదీన ప్రారంభమైందని హైదరాబాద్ జిల్లాను టీవీ రహితంగా ఉంచాలని ఆ దిశగా అధికారులు జూన్ 26 తేదీ నుండి 100 రోజులపాటు మూడు వేల ఎక్స్ రే స్క్రీనింగ్ లు చేపట్టి వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. టిబి ప్రాణాంతకమైన వ్యాధి కాదని చికిత్స ద్వారా నయమే వ్యాధి అని అన్నారు. టి. బి వ్యాధిగ్రస్తులకు మంచి ఆహార పోషకాలు అందించే విధంగా అవగాహన కల్పించాలని తద్వారా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఆహార బాస్కెట్లకై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యశ్రీ, పీహెచ్సీలు, బస్తీ దావఖానాలు, అన్ని ఆరోగ్య శిబిరాలు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆమె సూచించారు.వర్షాకాలం కావడం తో డెంగ్యూ మలేరియా ఇతర వ్యాధులు ప్రబలకుండా అన్ని ఆసుపత్రులలో మందుల నిల్వ ఉంచాలని అలాగే వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని, విధులలో సమయాపాలన పాటించాలని ఆమె వైద్యాధికాలను ఆదేశించారు. ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఆహార పదార్థాలు సమయానికి అందించకపోతే చర్యలు తీసుకోవాలని అలాగే అట్టి స్థానంలో కొత్త టెండర్లు పిలవాలని సూచించారు.ఆర్ బి ఎస్ కే వానాల ద్వారా టీబీ పేషెంట్లకు మొబలైస్ చేసి అవగాహన కల్పించాలని అలాగే ఆరోగ్యశ్రీ ఎం ప్యానల్ మెంట్ ఉన్న ఆసుపత్రులలో ఎక్స్రే స్క్రీనింగ్ చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. వెంకటి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ చర్ల దేవి, డి సి హెచ్ ఎస్ సూర్య సాయి, వివిధ వైద్యశాలల వైద్యాధికారులు, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సూపర్డెంట్లు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పెరుమాండ్ల నరసయ్య గౌడ్ సతీమణి అమృతమ్మ మృతి చాలా బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి**

**అంతిమ సంస్కారాలకు కదిలిన నైనాల గ్రామస్తులు, ప్రముఖులు**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 25**
నైనాల దివంగత మాజీ సర్పంచ్, నెల్లికుదురు మాజీ పిఏసిఎస్ చైర్మన్, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజల కోసం పరితపించిన మానవతా మూర్తి దివంగత పెరుమాండ్ల నరసయ్య గౌడ్ తో ప్రజా జీవితంలో సేవలు అందించిన ఆయన సతీమణి అమృతమ్మ (80) మృతి చెందడం చాలా బాధాకరమని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డిలు అన్నారు. మండలంలోని స్వగ్రామమైన నైనాలలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డిలు వేరువేరుగా విచ్చేసి ఆమె మృతదేహంపై పూలమాలవేసి, ఆమె అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు మూడు పర్యాయాలు సర్పంచ్ గా సేవలందించడంతోపాటు నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మన్గా సేవలందించిన నరసయ్య గౌడ్ ధర్మపత్నిగా ఆమె ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్ పటేల్, మాజీ మండల అధ్యక్షులు గూగులోత్ బిక్కు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, పెరుమాండ్ల అజయ్, కుటుంబ సభ్యులు చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్, చిర్రా సత్యనారాయణ,చిర్ర శ్రీనివాస్ గౌడ్, చిర్ర. లక్ష్మీనరసమ్మ, బత్తిని నవీన్, బత్తిని అజయ్, చిర్ర. భగత్, పుర ప్రముఖులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యను విధ్వాస్ విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘ టీం చాలి

**జూన్ 27న హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలి - కరపత్రాన్ని ఆవిష్కరించిన ఇంచార్జ్ హెచ్ఎం పద్మావతి**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 27:**
ఖానాపురం మండలంలోని విద్యా పరిరక్షణ కమిటీ నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని జిల్లా కార్యదర్శి కటకూరి నరసింహులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిర్బంధ ఉచిత పాఠశాల విద్య లేకుండా భారత రాజ్యాంగం బతికి బట్ట కట్ట దన్నాడు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్య పట్ల నెరపూరిత నిర్లక్ష్యాన్ని వస్తున్నాయన్నారు. పాఠశాల విద్యను తీసుకుంటే విద్యార్థుల సంఖ్యను పెంచాలి. ఎస్ఎంసి స్థానాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను తీసుకురావడం అనేవి ఉన్న సమస్యలను తీవ్ర తరం చేస్తున్నాయి. డిమాండ్ లు: కార్పొరేటి కరను, కేంద్రీకరణ, కాషాయకరను ప్రోత్సహించే భారతీయ విధానాన్ని ప్రభుత్వం తీసుకురావాలి. నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిపాదనను ఉపహరించాలి. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు విద్యకు కేటాయించాలి. పాఠశాల విద్యలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈవో మొదలైన పోస్టులను నింపి మానిటరింగ్ చేయాలి. కాలేజీలలో కోర్సుల ఆర్గనైజేషన్ పేరులను అధ్యాపకుల పోస్టులను మానుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పద్మావతి, జిల్లా కౌన్సిలర్ ఎం రజిత దేవి, సురేందర్, ప్రభాకర్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ కరుణించండి

**మా గ్రామానికి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వండి - కలెక్టరేట్ ఎదుట నారాయణపురం గ్రామ రైతుల నిరసన.**



**తొవ్వ, కేసముద్రం, జూన్ 25:**
కలెక్టర్ సారు.. కరుణించండి.. మా గ్రామానికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వండి అంటూ మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట బుధవారం నారాయణపురం గ్రామ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు కలెక్టర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా 1,827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాణాలలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని, 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబర్ ప్రకారం నారాయణపురం గ్రామంలోని భూములను 2021, ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేలింది అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జూన్ 2021,లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1,827 ఎకరాల్లో 1,633 ఎకరాలు సాగుభూమిగా తెల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు ,తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కానీ , గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడంలేదన్నారు. ప్రజాప్రభుత్వం పట్టించు కోవాలని మా గ్రామంలో రైతులకు పాసుపుస్తకాలు లేకపోవడంతో దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు రుణమాఫీ రైతుబంధు రైతు భీమా ఇతర ప్రభుత్వ పథకాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని, కలెక్టరేట్ లో సమస్య చెప్పడానికి వస్తే కలెక్టర్ వినకుండా జీవోలు అడుగుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పడ్డదారు పాసుపుస్తకాలు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన భూభారతి చట్టం కింద తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని తమ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్, వెంకట్ రెడ్డి, యాకుబ్ రెడ్డి ,సంపత్ రెడ్డి,వెంకన్న ,భాష, శ్రీను రమేష్ ,జాను ,రాములు, రవికుమార్ ,రమేష్ ,వీరన్న, లచ్చు , మాత్రు ,జాదు, బాలచందర్ , శంకర్, వీరన్న ,కిషన్, లక్ పతి,వెంకన్న, లచ్చు, రాంజీ ,చందూలాల్, రవీందర్ ,బీమా, దేవ, రమేష్ ,బాలాజీ, భాస్కర్, తేజు ,రమేష్ ,శంకర్ ,బద్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి

**విద్యార్థుల నమోదు మరింత పెంచాలని పిలుపు**



**తొవ్వ,కేసముద్రం, జూన్ 25:**
కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి బుధవారం మండలంలోని యుపీఎస్ అన్నారం,ఎంపీపీఎస్ ధర్మారం తండ, ఎంపీపీఎస్ తాళ్ల పూసపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అన్నారం పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం మరింత పెంచేందుకు అన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ ఉపాధ్యాయులతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉదయం అన్నారం గ్రామ శివారులోని వెంక్య తండాకు వెళ్లి ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న పిల్లల తల్లిదండ్రులను కలిసి సమావేశపరిచి, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించబడతాయని తెలిపారు.సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించి ప్రైవేటు పాఠశాలల ఆర్థిక దోపిడి నుండి రక్షించుకోవాలని తల్లిదండ్రులను కోరగా, అందుకు తల్లిదండ్రులు మద్దతు పలికి ప్రభుత్వ పాఠశాలకే పిల్లలను పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.అనంతరం యుపిఎస్ అన్నారం, ఎంపీపీఎస్ ధర్మారం తండ,తాళ్లపూసపల్లి పాఠశాలలను తనిఖీ చేసి వివిధ రికార్డులు, బడిబాట కార్యక్రమాల నివేదికలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు బత్తుల శ్రీధర్,నాగనబోయిన వెంకటేశ్వర్లు,బాణాల ప్రమీల,ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ,భద్రయ్య, సోనీ, సత్యనారాయణ ,రత్నకుమారి,దీపిక,డి.విజయ్ కుమార్, రణదీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలు పునః ప్రారంభం

**నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సురేందర్**



**తొవ్వ , ప్రతినిధి,నర్సంపేట, జూన్ 25:**
నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను పునః ప్రారంభించినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా సుచేందర్ గారు మాట్లాడుతూ నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఆధార్ నమోదు ఉచితం మరియు ఆధార్ లో డెమోగ్రాఫిక్ సవరణలకు 50/- , బయోమెట్రిక్ సవరణలు 15సం లోపు వారికి ఉచితం మరియు 16సం పైబడిన వారికి 100/-,ఆధార్ ప్రింట్ కొరకు 30/- ఛార్జ్ చేస్తున్నట్లు పేర్కొనడం జరిగింది.ఆధార్ కి సంబంధించిన ఇతర వివరాలకు నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో సంప్రదించగలరని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ సుధాకర్, పి. ఏ రాజన్, ఎం టి ఎస్ రాజు మరియు పోస్టల్ సిబ్బంది ప్రదీప్,సంపత్, షాబుద్దిన్, క్రిష్ణ కిషోర్,నాగేందర్,తిరుపతి,రవి, అనూష పాల్గొన్నారు.

# విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**బుధరావుపేట మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం**

**పోస్టర్ ఆవిష్కరించినఎస్ఐ సిహెచ్. రఘుపతి**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్,25:**
విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఖానాపూరంఎస్ఐ సిహెచ్ రఘుపతితెలిపారు, ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చదువుపై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు ముందస్తుగా ఎస్ఐ తెలిపారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలు నేర్చుకొని ఉన్నత స్థానంలో ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు ఎస్ఐ తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలుకి దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని గంజాయి మత్తు సరఫరా చేసే ఆచూకీ తెలిపిన వారి వివరాలను రహస్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మత్తు పదార్థాలు, గంజాయి సరఫరా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. విద్యార్థులు మంచి భవిష్యత్తు ప్రభుత్వ ఉద్యోగం కొరకు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని విద్యార్థులతో ఎస్ఐ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరస్వామి, రమేష్, సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పెరక సునీత, ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



**తొవ్వ, కేసముద్రం ,జూన్ 25:** భార్య మరణించడంతో జీవితంపై విరక్తి చెంది భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పరపల్లిలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం గత 20 రోజుల క్రితం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జల్లి బాబు సతీమణి అయిన జల్లి నిర్మల పురుగుల మందు తాగి చనిపోవడం జరిగింది.అప్పటినుండి జల్లి బాబు తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది మంగళవారం రోజున తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు త్రాగగా అతనిని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున చనిపోవడం జరిగింది.అతని కుమార్తె జల్లి మధుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మురళీధర్ రాజ్ ,తెలిపారు.

# చెరువుగట్టు పై అమావాస్య జాతర ఘనంగా



**తొవ్వ జూన్ 25 నల్గొండ :**
చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి బుధవారం అమావాస్య సందర్భంగా భక్తుల తాగిడి పెరిగింది భక్తులు ముందుగా ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి కోనేరులో పంచ హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు గుట్టపైన ఎల్లమ్మ తల్లికి భక్తులు డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు సమర్పించారు. అమావాస్య రోజు దేవాలయం లో నిద్ర చేస్తే కష్టాలు తొలుగుతాయని భక్తుల నమ్మకం. అధికారులు అన్ని ఏర్పాటు చేశారు

# ఊరికి ఉపకారం చేయాలనే ఆలోచన అభినందనీయం

## -సిహెచ్ శ్రీనివాస్., టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు



**తొవ్వ ,కురవి ,జూన్ 25:**
మనం ఎంత ఎదిగినా మూలాలు మరిచిపోకుండా.., మనం పుట్టిన ఊరుకు ఉపకారం చేయాలనే ఆలోచన కలిగి ఉండడం అభినందనీయమని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా లోని కురవి మండలంలోని సూదనపల్లి గ్రామానికి చెందిన అనేకమంది జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి రకరకాల వృత్తులలో స్థిరపడ్డారు. కష్టపడి వారు ఎంచుకున్న రంగంలో ఎదిగారు. తమ కుటుంబంతోపాటు మరికొందరికి సహాయం చేయగలిగిన స్థాయికి చేరుకున్నారు. వారిలో కొందరికి ఓ..ఆలోచన వచ్చింది... తమను దీవించి పంపిన తమ జన్మభూమి సూదనపల్లి ఊరి బాగుకోసం ఏదైన తమ శక్తిమేరకు చేస్తే బాగుంటుందనే ఆ..ఆలోచన అనేకమందిని ఐక్యం చేసిందన్నారు !! సూదనపల్లి ఐక్యతే శక్తి... ఆవిర్భావం...!! మంచి ఆలోచన కార్యరూపం దాల్చింది. ఒక్కక్కరిగా ఉంటే చేసే సహాయం శక్తి కి మించిన భారం అవుతుంది.., ఐక్యంగా కలిసి అడుగుముందుకు వేస్తే ఖచ్చితంగా విజయం మనదవుతుంది..అనే ఆలోచనతో "సూదనపల్లి ఐక్యతే శక్తి" అనే పేరుతో ఓ..సమూహం ఏర్పడింది. గ్రామానికి సేవచేయడం అనే ఆలోచనను తమకు బతుకుపాటాలు నేర్పిన సూదనపల్లి బడి నుండి ప్రారంబించారు .ప్రముఖ టివి సీరియల్ ల దర్శకుడు, ఇదే గ్రామానికి చెందిన నీలం రాజు ఆద్వర్యంలో సభ్యులంతా హైదరాబాద్ నుంచి తమ గ్రామానికి వచ్చి సూదనపల్లి ఎంపీ, యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 100మంది విద్యార్థులకు టై, బెల్ట్, బూట్లను బుధవారం పంపిణీ చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ..ఆదర్శనీయమైన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టియుడబ్ల్యూజ ే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సూదనపల్లి ఐక్యతే శక్తి సభ్యులను, వారి గొప్ప ఆలోచనను, ఆచరణలో చూపిన తీరును అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు బూట్లు, ,టై, బెల్ట్ లు పంపిణీ చేసి చదువులోనే విజయం ఉందని, చక్కగా చదువుకోండని ప్రోత్సహించారన్నారు. భవిష్యత్ లోనూ బడి ని బాగు చేసే కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఎక్కడెక్కడో స్థిరపడిన యువత తమ గ్రామాలలోనూ ఇదే స్ఫూర్తితో తమ..తమ గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సూదనపల్లి ఐక్యతే శక్తి అద్యక్షులు, ప్రముఖ దర్శకుడు నీలం రాజు మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరూ సహకరిస్తే ఊరి బాగు కోసం మరిన్ని కార్యక్రమాలను చేపడతామని ప్రకటించారు. ఈ... కార్యక్రమంలో సూధనపల్లి ఐక్యతే శక్తి బాద్యులు నీలం రాజు, చిన్నబోయిన లక్ష్మణ్, నీలం ఉపేందర్, అక్కినపల్లి మధుసూదన్, మద్దెల రాంప్రసాద్, అక్కినపల్లి మహేష్, ఆవుల వెంకన్న, దిడ్డి లక్ష్మణ్, కుర్ర వీరన్న, బొడ్డు అశోక్, మలిశెట్టి వేణు, పాఠశాల ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి అంజాద్ పాషా, జి బాలరాజు, బి సరోజ, వి శుభ, కే సారంగం, ప్రగతి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రశ్నిస్తే కొడతారా

**జర్నలిస్ట్ లపై దాడి చేయడం సిగ్గు చేటు**

**కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా...**

**భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్**



**కొత్తగూడ జూన్ 25 తొవ్వ:**
మంత్రి నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చెటని బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ పేర్కొన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు.దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

# తెగిన చెరువు కట్ట పనులు ప్రారంభం



**తొవ్వ, నర్సింహులపేట,జూన్. 25**
మండలం లోని రామన్న గూడెం గ్రామంలో గత సంవత్సరం భారీ వర్షాలకు తెగిన చెరువు కట్టకు డోర్నకల్ శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ రామచ ంద్రనాయక్ సహకారంతో నిధులు మంజూరు ఇప్పించి యుద్ధ ప్రతిపాదికన చెరువు గండి పూడ్చే కార్యక్రమంలో మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ దాసరోజు రాజశేఖర్, రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, కొండ్రెడ్డి శ్రీనివాస్, మొహమ్మద్ జానీ ,చుక్క ముత్తయ్య, మేక శ్రీనివాస్ కుజల సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించండి

## చిన్న పత్రికల సమస్యలు తక్షణం పరిష్కరించండి - కమీషనర్ ప్రియాంక కు టిఎస్ జెయు వినతి



**తొవ్వ ,హైదరాబాద్ జూన్ 25 :**
జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# RNI లేని పత్రికలపై వేటు

**TEL నెంబర్ లేకుండా పత్రిక లో ఊహాజనిత వార్తలు రాస్తే చర్యలు తీసుకోండి... PRGI కఠిన ఆదేశాలు**

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కు ఆదేశాలు .... త్వరలో జిల్లా DPRO లకు ఉత్తర్వులు**

**తొవ్వ ,డెస్క్ ,జూన్ 25:**
ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పై అ సత్య వార్తలు ప్రచురిస్తూ , దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని %=చీ×% లేని పత్రిక లు సత్య దూరం లేని వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాధికంగా పి డి ఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్ , %ూ=+×% న్యూ ఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి %=చీ×% లేని పత్రికలపై వేటు .... కు రంగం సిద్ధం చేసింది %ూ=+×% కఠిన ఆదేశాలు జరీ చేస్తూ ఇక ముందు %=చీ×% లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని , అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది దీని గమనించి రాష్ట్ర జిల్లా పౌరసంబంధాల అధికారులు పరిగణించాలని ఆర్ ఎన్ ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జరీ చేశారు .

# ఘనంగా వందేమాతరం ఫౌండేషన్ అక్షరాబ్యాసం

## లక్ష రూపాయలు విరాళంగా అందించిన కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 27:**
తొర్రూరులో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరా బ్యాస పలకల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు , ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై లక్ష రూపాయలు విరాళంగా అందించారు లక్ష రూపాయలు విరాళంగా అందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని కొనియాడారు. ఫౌండేషన్ చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషిగా తన కుటుంబ ట్రస్ట్ ద్వారా ఒక్క లక్ష రూపాయల తక్షణ విరాళాన్ని ఈ సందర్భంగా అందజేస్తున్నట్టు ప్రకటించారు..విజ్ఞానమే భవిష్యత్తుకు పునాది అవుతుందన్న దృష్టితో చిన్నారుల్లో విద్యపై ఆసక్తి కల్పించేందుకు, అక్షరాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అత్యంత అవసరమని వారు చెప్పారు. రాష్ట ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.. ఈ కార్యక్రమాలో ఫౌండేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులూ పాల్గొన్నారు .

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146